పాఠశాలల అభివృద్ధికి పెద్దపీట

ఎమ్మెల్యేలు పర్ణికారెడ్డి, యెన్నం శ్రీనివాస్‌రెడ్డి, శ్రీహరి

నారాయణపేట, జూన్ 12 : ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి ప్రభుత్వం కృషి చేస్తున్నదని ఎమ్మెల్యే పర్ణికారెడ్డి అన్నారు. బుధవారం పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల(గ్రౌండ్), లాల్‌మసీద్ స్కూల్‌లో విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, నోట్‌బుక్స్, యూనిఫాంలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్పర్సన్ అనుసూయ, కౌన్సిలర్లు శిరీష, మహేశ్, సరిత, మున్సిపల్ కమిషనర్ సునీత, డీఈవో అబ్దుల్ ఘని తదితరులు పాల్గొన్నారు.

మరికల్‌లో...

మరికల్, జూన్ 12 : సర్కారు బడుల్లోని కార్పొరేట్ విద్యను అందిస్తామని ఎమ్మెల్యే చిట్టెం పర్ణికారెడ్డి పేర్కొన్నారు. బాలికోన్నత పాఠశాలలో పాఠ్యపుస్తకాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో జెడ్పీవైస్‌చైర్‌పర్సన్ సురేఖారెడ్డి, ఎం పీపీ శ్రీకళారెడ్డి, ఎంపీటీసీ గోపాల్ పాల్గొన్నారు.

యూనిఫాం పంపిణీ..

దామరగిద్ద, జూన్ 12 : మండలంలోని కానుకుర్తిలో బడిబాటలో విద్యార్థులకు యూనిఫాం ఎమ్మెల్యే పర్ణికారెడ్డి అంద జేశారు. కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీధర్, ఎంపీటీసీ బస్వరాజ్, నాయకులు బాల్‌రెడ్డి, ఈదప్ప, శరణ్యా నాయక్ పాల్గొన్నారు.

ప్రభుత్వ బడుల్లోనే మెరుగైన విద్య : ఎమ్మెల్యే శ్రీహరి

మక్తల్, జూన్ 12 : సర్కారు బడుల్లో చదివే ప్రతి విద్యార్థికి మెరుగైన విద్యను అందించడమే ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే శ్రీహరి అన్నారు. నర్వలో బడిబాటలో ఆయన పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో ఎంఈవో వెంకటయ్య, ఎంపీడీవో శ్రీనివాస్ పాల్గొన్నారు

సర్కారు బడులతో బంగారు భవిష్యత్

ఊట్కూర్, జూన్ 12 : విద్యార్థుల బంగారు భవిష్యత్‌కు పునాది వేసేది ప్రభుత్వ బడులేనని ఎంపీడీవో ధనుంజయగౌడ్ అన్నారు. కార్యక్రమంలో ఎంపీటీసీ వీరరాఘవరెడ్డి, హెచ్ఎం సురేష్, కృష్ణార్జునరెడ్డి పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాల్లో మంచి భవిష్యత్తు

మరికల్, జూన్ 12 : ప్రభుత్వ పాఠశాల్లోనే విద్యార్థులకు మంచి భవిష్యత్తు ఉందని పేట జెడ్పీ వైస్‌చైర్‌పర్సన్ సురేఖారెడ్డి, ఎంపీపీ శ్రీకళారెడ్డి అన్నారు. బుధవారం ఆఈయా గ్రామాల్లో బడిబాట నిర్వహించారు. కార్యక్రమంలో కోఆప్షన్ సభ్యుడు మతీన్, హెచ్ఎం లక్ష్మి, శ్రీలత తదితరులు పాల్గొన్నారు.

ధన్వాడలో బడిబాట

ధన్వాడ, జూన్ 12 : ధన్వాడ మండలంలోని ఆన్ని ప్రభుత్వ పాఠశాలల్లో బడిబాట కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో కలిసి ర్యాలీ నిర్వహించారు.

ఏకరూప దుస్తువులు అందజేత

మూసాపేట, జూన్ 12 : మండల కేంద్రంలోని ఎంఆర్‌సీలో ఆయా పాఠశాల అధ్యాపకులకు బుధవారం ఎంఈవో రాజేశ్వర్‌రెడ్డి ఏకరూప దుస్తువులను అందజేశారు.

60 శాతం పాఠ్యపుస్తకాలు

మూసాపేట(అడ్డాకుల), జూన్ 12 ః మండలంలోని మొత్తం 60శాతం పాఠ్యపుస్తకాలు అందజేసినట్లు ఎంఈవో నాగయ్య తెలిపారు. ఆయా గ్రామాల్లోని అధ్యాపకులు పాఠ్యపుస్తకాలు, ఏకరూప దుస్తులు అందజేశారు.

ఒక్కజత పంపిణీ..

హన్వాడ, జూన్ 12 : మండలకేంద్రం ప్రాథమిక పాఠశాలల్లో ఎంపీపీ బాలరాజు యూనిఫాంలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఏపీఎం సుదర్శన్, ఎంఈవో రాజూనాయక్, హెచ్ఎం లక్ష్మణ్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.

దుస్తుల పంపిణీ

భూత్పూర్, జూన్ 12 : పట్టణ కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలలో మున్సిపల్ చైర్మన్ సత్తూర్ బస్వరాజ్‌గౌడ్ విద్యార్థులకు దుస్తులను, పాఠ్యపుస్తకాలను అందజేశారు. కార్యక్రమంలో నారాయణగౌడ్, యాదయ్య పాల్గొన్నారు.

ముమ్మరంగా బడిబాట

నారాయణపేట రూరల్, జూన్ 12 : మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు బుధవారం బడిబాట కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి డీఆర్‌డీఏ ఏడీ అంజయ్య, డీపీఎం జయన్న, ఏపీఎం గోపాల్, ఎంపీటీసీ ప్రభాకర్, హెచ్ఎం కనకప్ప పాల్గొన్నారు.

పేటలో విద్యార్థులకు పుస్తకాలు, యూనిఫాం అందజేస్తున్న ఎమ్మెల్యే పర్ణికారెడ్డి

ప్రయివేటుకు ధీటుగా ప్రభుత్వ పాఠశాల

దేవరకద్ర రూరల్(కౌకుంట్ల), జూన్ 12 : ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యాబోధనలుంటాయని జెడ్పీ చైర్‌పర్సన్ స్వర్ణ సుధాకర్‌రెడ్డి పేర్కొన్నారు. చిన్నచింతకుంట, కౌకుంట్లలో పాఠ్యపుస్తకాలను పంపిణీ చేశారు.

సర్కారు బడుల్లో నాణ్యమైన విద్య

జడ్చర్ల టౌన్, జూన్ 12 : సర్కారు బడుల్లోనే నాణ్యమైన విద్య అందుతుందని జెడ్పీ సీఈవో రాఘవేందర్‌రావు అన్నారు. రామస్వామిగుట్టతండాలో జెడ్పీ సీఈవో, జెడ్పీ వైస్ చైర్మన్ యాదయ్య, మున్సిపల్ చైర్‌పర్సన్ లక్ష్మి, ఎంఈవో మంజులాదేవి మాట్లాడారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ నిత్యానందం, కౌన్సిలర్ జ్యోతి, హెచ్ఎం శారద పాల్గొన్నారు.

రాష్ట్ర భవిష్యత్తు మీరే : ఎమ్మెల్యే యెన్నం

పాలమూరు, జూన్ 12 : రాష్ట్ర భవిష్యత్తు నిర్మాణంలో విద్యార్థులే భాగస్వాములని ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. జిల్లా కేంద్రంలోని షాషాబ్‌గుట్ట, న్యూటౌన్, రాంనగర్‌లోని ఉన్నత పాఠశాలల్లో పాఠ్యపుస్తకాలు పంపిణీ చేసి మాట్లాడారు. కార్యక్రమంలో కలెక్టర్ రవినాయక్, మున్సిపల్ చైర్మన్ ఆనంద్‌గౌడ్, డీఈవో రవీందర్ పాల్గొన్నారు.

నర్వ యూనిఫాం పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే శ్రీహరి

ఎలిగండ్లలో పుస్తకాలు అందజేస్తున్న పేటజెడ్పీ వైస్ చైర్మన్

భూత్పూర్‌లో దుస్తులను పంపిణీ చేస్తున్న మున్సిపల్ చైర్మన్

కార్యకర్తలకు అండగా ఉంటా..

- దేవరకద్ర మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి

అడ్డాకులలో కార్యకర్తలతో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే ఆల

మూసాపేట, జూన్ 12 : కార్యకర్తలకు అన్నివేళల్లో బీఆర్ఎస్ కార్యకర్తలకు అండగా ఉంటానని దేవరకద్ర మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి చెప్పారు. బుధవారం అడ్డాకులలో కార్యకర్తలతో మాట్లాడుతూ బీఆర్ఎస్ కార్యకర్తలు ఎవరు అధైర్య పడొద్దని, మీకు ఎలాంటి ఇబ్బంది ఉన్నా అండగా నిలుస్తానన్నారు. తెలంగాణ ఏర్పాటు మలిదశ ఉద్యమంలో మహేశ్ జైలుకు కూడా వెళ్లిన విషయం గుర్తుచేస్తూ ఉద్యమకారులకు అండగా ఉంటానని అతన్ని అభినందించారు. కార్యక్రమంలో సింగిల్‌విండో చైర్మన్ జితేందర్‌రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ మండలాధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి, మండల కోఆప్షన్ సభ్యుడు ఖాజాగోరి, సీనియర్ నాయకులు రవీందర్‌రెడ్డి, విజయ్‌కుమార్‌రెడ్డి, రమేశ్‌గౌడ్, రంగన్నగౌడ్, ఆంజనేయులు, శెట్టినాయక్, పాల్గొన్నారు.

పనులు త్వరితగతిన పూర్తి చేయాలి

కళాశాల నిర్మాణ పనులను పరిశీలిస్తున్న కలెక్టర్ శ్రీహర్ష

నారాయణపేట టౌన్, జూన్ 12 : మండలంలోని అప్పక్‌పల్లి శివారులో నిర్మిస్తున్న ప్రభుత్వ వైద్య కళాశాల పనులను కలెక్టర్ శ్రీహర్ష బుధవారం పరిశీలించారు. ప్రిన్సిపాల్ గదితోపాటు తరగతుల నిర్వహణకు ఏర్పాటు చేసిన విశాలమైన గదుల్లో అవసరమైన ఫర్నిచర్, ఇతర పనులను రెండ్రోజుల్లో పూర్తి చేయాలన్నారు. విద్యుత్ సరఫరా కోసం ట్రాన్స్‌ఫార్మర్, ఇంటర్నెట్ సదుపాయం కల్పించాలన్నారు. కళాశాలబయట, లోపల సీసీకెమెరాలు ఏర్పాటు చేయాలని, ఆవరణలో మొక్కలు నాటాలన్నారు. మొదటి అంతస్తులో గదుల నిర్మాణం పూర్తి కాకపోవడంపై అసహనం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ రాంకిషన్, జిల్లా దవాఖాన సూపరింటెండెంట్ రంజిత్‌కుమార్ పాల్గొన్నారు.

సైబర్ నేరాలపై అవగాహన

మక్తల్, జూన్ 12 : సైబర్ నేరాలపై ప్రతిఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని ఎస్సై భాగ్యలక్ష్మిరెడ్డి అన్నారు. మక్తల్ టీజీఎస్ డబ్ల్యూ ఆర్ఎస్‌స్కూల్, కళాశాల విద్యార్థులకు బుధవారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ హోటల్ రూమ్, టెంపుల్ టికెట్స్, ట్రైన్ టికెట్స్ బుకింగ్ కోసం ఆన్‌లైన్‌లో వెతికే ముందు జాగ్రత్త లు పాటించాలన్నారు. సైబర్ నేరగాళ్లు వ్యక్తిగత డాటాను తీసుకొని మన ఖాతాలోని డబ్బులను మాయం చేస్తారన్నారు. కార్యక్రమంలో హెచ్ఎం, పోలీస్ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

పత్రిక ప్రకటన

ఇందుమూలముగా సమస్త ప్రజలకు తెలియజేయడం ఏమనగా, శ్రీ షేక్ హమీద్ తండ్రి లేట్ మొయినొద్దీన్, వయస్సు 50 సం॥లు, నివాసము ఇంటి నెంబర్ 7-27/1, జికే రెడ్డి కాలనీ, మహబూబ్‌నగర్ టౌన్ & జిల్లా: గాలి పేరిట యున్న ప్లాటు దస్తావేజు అనగా మహబూబ్‌నగర్ పట్టణ పరిధిలో గల క్రిస్టియన్‌పల్లి శివారు / వీధిలో యున్న ప్లాటు యొక్క లింక్ డాక్యుమెంట్ నెంబర్ 7552/2010 గల ఒరిజినల్ లింక్ డీడ్ డాక్యుమెంట్, ఎక్కడో పడి పోయినదని తెలిపినారు. కావున ఇట్టి ఒరిజినల్ లింక్ డీడ్ డాక్యుమెంట్ నెం. 7552/2010 గల ఒరిజినల్ లింక్ డీడ్ డాక్యుమెంట్ ఎవరికైన లభించినచో దయచేసి ఈ క్రింద కనబర్చిన చిరునామాకు అందించగలరని కోరిక.

MOHAMMED YASERULLAH KHAN
B.Sc., LL.B.,
Advocate, Mahabubnagar,
Cell: 9700428538, 9398469233

మోగిన బడిగంట

దేవరకద్రలో గులాబీపూలతో స్వాగతం పలుకుతున్న ఉపాధ్యాయులు

మాగనూర్, జూన్ 12 : మండలంలోని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు బుధవారం ఎంపీపీ శ్యామలమ్మ, జెడ్పీటీసీ వెంకటయ్య, వైస్ ఎంపీపీ తిప్పయ్య, ఇన్‌చార్జి ఎంపీడీవో జైపాల్‌రెడ్డి అధ్వర్యంలో ఏకరూప దుస్తులు, పాఠ్యపుస్తకాలు పంపిణీ చేశారు. మండల కేంద్రంలోని ప్రైమరీ, హైస్కూల్‌లో విద్యార్థులకు ఉపాధ్యాయులు పుష్పాలు అందించి స్వాగతం పలికారు. కార్యక్రమా ల్లో కాంప్లెక్స్ హెచ్ఎం నర్సింహులు, నోడల్ అధికారి వెంకటయ్య, హెచ్ఎంలు స్వప్న, రాములు, తిమ్మన్న పాల్గొన్నారు.

ధన్వాడలో..

ధన్వాడ, జూన్ 12 : మండలంలోని చాలా పాఠశాలల్లో విద్యార్థులకు బుధవారం స్నాక్స్, మధ్యాహ్న భోజనం అందించలేదు. నోట్‌బుక్‌లు, పాఠ్య పుస్తకాలు, యూనిఫాంలు పంపిణీ చేశారు. తరగతిగదుల్లో ఫ్యాన్‌లు లేకపోవడంతో విద్యార్థులు ఇబ్బందులు పడ్డారు.

కర్నిలో విద్యార్థులతో ఉపాధ్యాయులు

ప్రారంభమైన పాఠశాలలు

మక్తల్, జూన్ 12 : వేసవి సెలవుల అనంతరం బుధవారం నుంచి మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలను ఉపాధ్యాయులు మామిడి తోరణాలతో అలంకరించి విద్యార్థులకు స్వాగతం పలికారు. ఉపాధ్యాయులు బడిబాట కార్యక్రమంలో భాగంగా ప్రతి ఇంటికీ వెళ్లి తమ పిల్లలను ప్రభుత్వ బడిలో చేర్పించాలని తల్లిదండ్రులకు సూచిస్తూ కొత్త అడ్మిషన్లు పూర్తి చేస్తున్నారు. కార్యక్రమాల్లో ఆయా పాఠశాలల హెచ్ఎంలు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు

ఫస్ట్ డే.. నో స్నాక్స్

మరికల్, జూన్ 12: పాఠశాలలు బుధవారం నుంచి ప్రారంభమయ్యాయి. కాగా మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు అందించాల్సిన స్నాక్స్ మాత్రం అందించలేదు. నోట్ బుక్స్, యూనిఫామ్స్ పంపిణీ చేశారు. అనంత రం మధ్యాహ్న భోజనాన్ని కొనసాగించారు.

9.15గంట లైనా తెరవని పాఠశాల

భూత్పూర్, జూన్ 12 : పట్టణంలో ఉర్దూమీడియం పాఠశాలలో ఉదయం 9.15గం॥లై అయినా తాళం తీయలేదు. పాఠశాలలు ప్రభుత్వం ఎంతో అట్టహాసంగా ప్రారంభించాలని చర్యలు తీసుకుంది. పర్యవేక్షణలోపంతో ఉపాధ్యాయులు 9.15గం॥కు అయినా రాలేదు. కాగా హెచ్ఎం మీర్జా ఖలిముల్లా వివరణఇస్తూ వర్షం రావడంతో ఆలస్యమైందన్నారు.

ఎంఈవోల గైర్హాజరు..

బాలానగర్, జూన్ 12 : మండలంలో మొదటిరోజు 20 శాతం మంది విద్యార్థులు తరగతులకు హాజరైనట్లు ఉపాధ్యాయులు తెలిపారు. గండీడ్ ఎంఈవో, బాలానగర్ ఇన్‌చార్జి ఎంఈవో వెంకటయ్య తొలిరోజు విధులకు హాజరుకాలేదు. తరగతులకు హాజరైన విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, నోటుబుక్స్, ఏకరూప దుస్తులను అందజేసినట్లు ఉపాధ్యాయులు, సిబ్బంది తెలిపారు.

భూత్పూర్‌లో 9.15 గంటలైన తెరవని ఉర్దూ పాఠశాల

దరఖాస్తుల ఆహ్వానం

మహబూబ్‌నగర్ అర్బన్, జూన్ 12 : గిరిజన సంక్షేమ మినీ గురుకులంలో ప్రవేశానికి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు టీజీటీడబ్ల్యూ ప్రాంతీయ సమన్వయ అధికారి నాగార్జునరావు బుధవారం ప్రకటనలో తెలిపారు. 2024-25 విద్యా సంవత్సరంలో ఒకటో తరగతి, 2-5 తరగతులకు సంబంధించి ఇంగ్లిష్ మీడియం(సీబీఎస్) జడ్చర్ల, గండీడ్, బిజినేపల్లి, లింగాల, అమ్రాబాద్ మండలాల్లో 235బ్యాక్‌లాగ్ ఖాళీలకు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఫారాలను నేరుగా లేదా గురుకులాల్లో పొందవచ్చన్నారు. ఈనెల 20వ తేదీ లోగా దరఖాస్తు చేసుకోవాలని, 23న లాటరీ పద్ధతిలో ఎంపిక, 30న కౌన్సిలింగ్ నిర్వహిస్తామన్నారు. వివరాలకు జడ్చర్ల 9441030260, బిజినేపల్లి 9491030 263, లింగాల 90149 87 924, గండీడ్ 7893197695, అమ్రాబాద్ 94910 30261 సంప్రదించాలన్నారు.

15న ఉద్యోగ మేళా

మహబూబ్‌నగర్ అర్బన్, జూన్ 12 : నిరుద్యోగులకు మహబూబ్‌నగర్ ఎంప్లాయిమెంట్ కార్యాలయం ఆధ్వర్యంలో ఉద్యోగ మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా ఉపాధి కల్పన అధికారి మహ్మద్ జానీ పాషా బుధవారం ప్రకటనలో తెలిపారు. జిల్లాలో ధరువంత్ సొల్యూషన్ టెక్నీసెల్స్ అండ్ టీం లీడర్ కంపెనీ జడ్చర్లలో 30 పోస్టులు, ధరణి ఇన్‌ఫ్రా డెవ్‌లపర్స్ ప్రైవేట్ లిమిటెడ్ కస్టమర్ రిలేషన్ ఎగ్జిక్యూటివ్ 100 పోస్టులు, ఎంపవర్‌మెంట్ సర్వీస్ రంగారెడ్డి 1,025 పోస్టులు, స్పందన స్ఫూర్తి ఫైనాన్సియల్ ప్రైవేట్ లిమిటెడ్ (మేల్) 70 పోస్టులు, అన్నపూర్ణ ఫైనాన్స్ మహబూబ్‌నగర్, శంషాబాద్, నారాయణపేట 20 పోస్టులు, న్యూస్మార్ట్ ఫాస్ట్ సొల్యూషన్ 25 పోస్టులు, మహబూబ్‌నగర్‌లో వివిధ కంపెనీల్లో పనిచేయుటకు 1,270 పోస్టులు ఉన్నాయని తెలిపారు. అర్హత, ఆసక్తిఉన్న ఎస్సీ, ఎస్టీ నిరుద్యోగులు ఇంటర్, డిగ్రీఐటీఐ(ఆల్ ట్రేడ్స్) పూర్తి చేసి 18 నుంచి 40ఏండ్లలోపు వారు సర్టిఫికెట్లు, ఆధార్‌కార్డు, బయోడేటాతో ఈనెల 15వ తేదీ ఉదయం 10:30 గంటలకు పిల్లలమర్రి రోడ్డులోని జిల్లా ఎంప్లాయిమెంట్ కార్యాలయంలో నిర్వహించే మేళాకు హాజరుకావాలని కోరారు. అభ్యర్థులకు పోస్టులవారీగా నెలకు రూ.11వేల నుంచి రూ.30వేల వరకు జీతం ఇవ్వబడుతుందన్నారు. మరిన్ని వివరాలకు 99485 68830, 9666822717 నెంబర్లను సంప్రదించాలన్నారు.

భూ నిర్వాసితులకు పరిహారం చెల్లించాలి

- కలెక్టర్ రవినాయక్

సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ రవినాయక్

మహబూబ్‌నగర్ అర్బన్, జూన్ 12 : మహబూబ్‌నగర్ నుండి చించోలి వరకు చేపట్టిన నేషనల్ హైవే పనుల్లో భూమిని కోల్పోయిన వారికి నష్టపరిహారం చెల్లింపును వేగవంతం చేయాలని అధికారులను కలెక్టర్ రవినాయక్ ఆదేశించారు. బుధవారం సమీకృత కలెక్టరేట్‌లో రెవెన్యూ, నేషనల్ హైవే, అటవీ శాఖ అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన భూ సేకరణ, నష్ట పరిహారం చెల్లింపులపై సంబంధిత అధికారులకు సూచనలు చేశారు. సమావేశంలో రెవెన్యూ అదనపు కలెక్టర్ మోహన్‌రావు, నేషనల్ హైవే ఈఈఐ రమేశ్, ఆర్‌డీవో నవీన్, డీఎఫ్‌వో సత్యనారాయణ పాల్గొన్నారు.

కరాటేతో విద్యార్థులకు ఆత్మరక్షణ

- ఎస్పీ యోగేశ్ గౌతమ్

బ్లాక్ బెల్ట్‌లు అందుకున్న విద్యార్థులతో ఎస్పీ

నారాయణపేట, జూన్ 12 : కరాటే ఆత్మరక్షణకు ఎంతగానో ఉపయోగపడుతుందని ఎస్పీ యోగేశ్‌గౌతమ్ అన్నారు. బుధవారం పట్టణంలోని ఎస్పీ కార్యాలయంలో కరాటేమాస్టర్ అశోక్ ఆధ్వర్యంలో శిక్షణ పొందుతున్న ఆరాధ్య, అభిలాష్, నితిన్, వరుణ్ తేజ్‌లకు ఎస్పీ బ్లాక్ బెల్ట్‌లు ప్రదానం చేశారు. అనంత రం ఆయన మాట్లాడుతూ కరాటే తో శారీరకంగా, దృఢంగా ఉంటారన్నారు.

బెస్ట్ అవేలబుల్ స్కూల్స్‌కు ఎంపిక

మహబూబ్‌నగర్ అర్బన్, జూన్ 12 : జిల్లాలోని బెస్ట్ అవేలబుల్ స్కూల్స్‌కు బుధవారం లక్కీ డిప్ ద్వారా విద్యార్థులను ఎంపిక చేశారు. అదనపు కలెక్టర్ మోహన్‌రావు, షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ అధికారి పాండు, విద్యార్థుల తల్లిదండ్రుల సమక్షంలో లక్కీడిప్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆరు బెస్ట్ స్కూల్స్‌లో ప్రవేశానికి ఒకటో తరగతికి 55మంది, ఐదో తరగతికి 58 మంది విద్యార్థులను ఎంపిక చేశారు.

గడువు పొడిగింపు

నారాయణపేట, జూన్ 12 : ప్రభుత్వ, ప్రైవేటు ఐటీఐ కళాశాలల్లో ప్రవేశానికి దరఖాస్తు గడువును ఈనెల 14వ తేదీ వరకు పొడిగించినట్లు పేట జిల్లా కన్వీనర్ వేమారెడ్డి బుధవారం ప్రకటనలో తెలిపారు. 2024 ఆగస్టు 1 నాటికి 14 ఏండ్లు పూర్తయిన వారు అర్హులన్నారు. ఆసక్తి ఉన్న వారు https://iti.telangana.gov.in వెబ్‌సైట్‌లో రూ.100 రుసుం చెల్లించి దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

ఇసుక టిప్పర్ పట్టివేత

రాజాపూర్, జూన్ 12 : మండల కేంద్రం నుంచి హైదరాబాద్‌కు అక్రమంగా తరలిస్తున్న ఇసుక టిప్పర్‌ను పట్టుకొని పీఎస్‌కు తరలించినట్లు ఎస్సై రవినాయక్ తెలిపారు. వివరాలిలా.. మంగళవారం అర్ధరాత్రి కానిస్టేబుల్ సుదర్శన్ పెట్రోలింగ్ చేస్తుండగా దుందుభి వాగు నుంచి హైదరాబాద్‌కు వెళ్తున్న టిప్పర్‌ను పరిశీలించగా కృత్రిమ ఇసుక ఉన్నట్లు గుర్తించారు. అనుమతులు లేకపోవడంతో టిప్పర్‌ను పోలీస్ స్టేషన్‌కు తరలించి కానిస్టేబుల్ ఫిర్యాదు మేరకు టిప్పర్ డ్రైవర్ హరికృష్ణపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై వెల్లడించారు.

BEFORE THE HONOURABLE DEPUTY BY REGISTRAR OF CHITS/ ARBITRATOR MAHABOOBNAGAR DISTRICT: AT: MAHABOOBNAGAR. ARB CLAIM PETN. NO: 138 OF 2024

BETWEEN:
M/s.Shriram Chits (India) Private Limited., Mahaboobnagar Branch, ...DISPUTANT
1. Devavath Santhosh, S/o. D.Thulaseeram, Aged: 29 Years, Occ: Private Driver, R/o.H.No:3-77/A, Bandameedi tanda, Malkapuram village, Koilkonda Mandal, Mahaboobnagar District. PIN:509371.
2. Katravath Krishna S/o D.Thulaseeram Aged: 36 Years, Occ: Leading Fireman, Firestation at Mahaboobnagar, (ID: 1756357). R/o H.No:3-77/A, Bandameedi tanda, Malkapuram village, Koilkonda Mandal, Mahaboobnagar District. PIN:509371.
3. Mahender S/o Ramulu, Aged: 35 Years, Occ:Police Constable No:1467, (ID:1756959), Police Station at Kosgi, R/o H.No:3-100, Bandameedi tanda, Malkapuram village, Koilkonda Mandal, Mahaboobnagar District. PIN:509371.
4. Rajender Naik,S/o.Roopla Naik,Aged:37 Years,Occ:Fireman,Fire station at Nagarkurnool, (ID:1756370). R/o H.No:3-176, Guttameedi tanda, Venkatapur, Mahaboobnagar District. PIN:509001.

... Opponent.

Please take notice that the above dispute is filed against you for recovery of **Rs. 1,88,051-00 (One lakh eighty eight thousand and fifty one only)** and the same is posted to **Date: 29-06-2024** for your appearance before the office of Deputy Registrar of Chits / Arbitrator,Mahaboobnagar District,H.No.7-5-108/2/A, Venkateshwara Colony, 2nd Floor, Mahaboobnagar, at: District Registration Office., at 12-00 P.M. if you fail to attend the office of DEPUTY REGISTRAR OF CHITS/ ARBITRATOR on that day the case will be disposed on its merits as exparte.

(By ORDER OF THE DEPUTY REGISTRAR OF CHITS/ ARBITRATOR)
S. Malla Reddy
Advocate

BEFORE THE HONOURABLE DEPUTY BY REGISTRAR OF CHITS/ ARBITRATOR MAHABOOBNAGAR DISTRICT: AT: MAHABOOBNAGAR. ARB CLAIM PETN. NO: 132 OF 2024

BETWEEN:
M/s.Shriram Chits (India) Private Limited., Mahaboobnagar Branch, ...DISPUTANT
1. Vaddy Venkatesh, S/o. V.Rama Chandraiah, Aged: 34 Years, Occ: Business, R/o H.No:1-41, Koilkonda Mandal, Mahaboobnagar District. PIN:509371.
2. Joug Suguna W/o G.S. Rathnam, Aged: 52 Years, Occ: Multi Health Supervisor(F), PHC, Navalga, Basheerabad, Ranga Reddy District.(ID:1732706). R/o H.No:1-3/2/E/1, Shantinagar Colony, Kodangal Mandal, Vikarabad District. PIN:509338.
3. Kuruva Chinna Balarju S/o K. Hanmanthu, Aged: 36 Years, Occ: Panchayat Secretary, MPP Maddur Mandal, (ID:1762879), R/o H.No: 2-59, Damayapally village, Koilkonda Mandal, Mahaboobnagar District. PIN:509371.
4. Apparas Vidyasagar Rao S/o A. Narasimha Rao, Aged: 51 Years, Occ: SGT UPS, Fathepur Village,Maisamma Temple Lane,Mahaboobnagar Mandal & District, (ID:1702132), R/o H.No:1-35, Malkapuram village, Koilkonda Mandal, Mahaboobnagar District. PIN:509371.

... Opponent.

Please take notice that the above dispute is filed against you for recovery of **Rs. 2,99,750-00 (Two lakh ninety nine thousand seven hundred and fifty only)** and the same is posted to **Date: 29-06-2024** for your appearance before the office of Deputy Registrar of Chits / Arbitrator,Mahaboobnagar District,H.No.7-5-108/2/A, Venkateshwara Colony, 2nd Floor, Mahaboobnagar, at: District Registration Office., at 12-00 P.M. if you fail to attend the office of DEPUTY REGISTRAR OF CHITS/ ARBITRATOR on that day the case will be disposed on its merits as exparte.

(By ORDER OF THE DEPUTY REGISTRAR OF CHITS/ ARBITRATOR)
S. Malla Reddy
Advocate

BEFORE THE HONOURABLE DEPUTY BY REGISTRAR OF CHITS/ ARBITRATOR MAHABOOBNAGAR DISTRICT: AT: MAHABOOBNAGAR. ARB CLAIM PETN. NO: 139 OF 2024

BETWEEN:
M/s.Shriram Chits (India) Private Limited., Mahaboobnagar Branch, ...DISPUTANT
1. Vanga Vanaja W/o Katamoni Venkataiah Goud, Aged: 52 Years, Occ: Teacher Telugu Pandit Grade-II, (ID:1734453), ZPHS Vepoor vi, Hunwada Mdl R/o H.No:8-1-78/F, Near Kamala Garden, Jagadamba Colony, Mahaboobnagar. PIN:509001.
2. Addula Nishanth Kumar Reddy S/o A. Balakrishna reddy Aged: 39 Years,Occ: Govt. SGT UPS, Rajendranagar, Mahaboobnagar. (ID:1754398). R/o H.No:1-4-38/2/A, Rajendranagar, Mahaboobnagar.
3. V. Shailaja D/o V. Eeshawaraiah Goud Aged: 51 Years, Occ: Teacher Telugu Pandit, (ID:1735018), ZPHS Koilkonda, R/o H.No:4-100/19/A/2, Santhoshnagar Colony, Mahaboobnagar.
4. Brahmaiah S/o Kotha Mogulappa Aged: 45 Years, Occ: Govt. SGT UPS, Shaikpally vi, Hunwada Mdl, (ID:1732353), R/o H.No:2-54, Chennaram vi, Kosgi Mdl, Narayanapet Dist.
5. Ramesh Naik S/o Balya Naik Aged: 38 Years, Occ: Govt. SGT UPS, Marikal, Narayanapet Dist. (ID:1753630) R/o H.No: 4-18, keshavapur vi, Koilkinda Mdl, Mahaboobnagar Dist.

... Opponent.

Please take notice that the above dispute is filed against you for recovery of **Rs. 1,47,496-00 (One lakh forty seven thousand four hundred and ninety six only)** and the same is posted to **Date: 29-06-2024** for your appearance before the office of Deputy Registrar of Chits / Arbitrator, Mahaboobnagar District, H.No. 7-5-108/2/A, Venkateshwara Colony, 2nd Floor, Mahaboobnagar, at: District Registration Office., at 12-00 P.M. if you fail to attend the office of DEPUTY REGISTRAR OF CHITS/ ARBITRATOR on that day the case will be disposed on its merits as exparte.

(By ORDER OF THE DEPUTY REGISTRAR OF CHITS/ ARBITRATOR)
S. Malla Reddy
Advocate

BEFORE THE HONOURABLE DEPUTY BY REGISTRAR OF CHITS/ ARBITRATOR MAHABOOBNAGAR DISTRICT: AT: MAHABOOBNAGAR. ARB CLAIM PETN. NO: 133 OF 2024

BETWEEN:
M/s.Shriram Chits (India) Private Limited., Mahaboobnagar Branch, ...DISPUTANT
1. Gajula Bandla Radha, D/o. G. Sanjanna, Aged: 30 Years, Occ: Saree Business, R/o H.No:5-3-2/114, Gouthami Nagar, Vanastalipuram, Hayathnagar. PIN:500070.
2. Uppari Nagaveni D/o U. Chinna Venkata Ramudu, Aged: 37 Years, Occ: Teacher, ZPH